# అసలు-వడ్డీ - ఐతాచంద్రయ్య

**"పోస్ట్‌మేనింకా రాడేమిటో ...!"**

**పావనమూర్తి గొణుగుడు విని గమ్మత్తుగా నవ్వింది సత్యవతమ్మ- కాఫీ గ్లాసు తీసుకెల్తూ.**

"ఎందుకండీ... పేపర్ కుర్రాడు గానీ, పోస్ట్‌మెన్‌గానీ రావడం కాసింత ఆలస్యమైనా కొంపలంటుకు పోతున్నంత ఇదైపోతారు? చిన్నగా మందలించింది- నవ్వాపుకుంటూ.

"అది కాదు సత్యం... టైమిప్పుడు పావు తక్కువ పదైంది. తొమ్మిదిన్నరకే రావాల్సిన పోస్టుమెన్ ఈ రోజు ఇంకా రాలేదంటే..." సంజాయిషీ ఇవ్వబోయాడు భార్యకు.

"దానికెన్నో కారణాలుంటాయి. ఉత్తరాలెక్కువగా ఉండొచ్చు... ఈ రోజు టపా ఆలస్యంగా రావచ్చు... అంతెందుకూ, మీకుత్తరాలే రాకపోవచ్చు!"

"ఔననుకో... కాని..." ఇంకేమనాలో తోచలేదు. చదివిన పేపర్లో దూరిపోయింది తలకాయ.

సర్వీసులో ఉండగా సవాలక్ష మిరాకిల్స్ చేసి అందరితో అసాధ్యుడనిపించుకున్న పావనమూర్తి- రిటైర్మెంట్‌నాడు కుంగిపోయిన మాట వాస్తవమే. ఐనా... అదే రోజు అతన్తోపాటు మరో ముగ్గురు కో వర్కర్సు రిటైరవడం- మండే గుండెకు వెన్నపూస రాసినట్టయింది.

నలుగురు స్నేహితులు వేర్వేరు ఊళ్లలో సెటిలయారు. ఒకరికొకరు ఉత్తరాలు విరివిగా రాసుకుంటున్నారు. ఒకరింట్లో మంచిగాని, చెడుగాని ఏది జరిగినా మిగతా ముగ్గురికి తెలిసి తీరాల్సిందే-ఉత్తరాల ద్వారా ఈ రోజు సినిమా చూస్తే తెల్లవారి ఆ సినిమా సన్నివేశాలు వివరిస్తూ ఉత్తరాలు వెళ్లవలసిందే.

"తపాలా శాఖకు మీరెన్ని జన్మల నుండి ఋణపడున్నారో... ఈ జన్మలో తీర్చుకుంటున్నా"రంది ఓ రోజు సత్యవతమ్మ.

"పోస్ట్...!"

కేక విని తల పైకి లేచింది- పోయిన ప్రాణం లేచొచ్చినట్టుగా. పోస్టుమెన్ అందించిన ఇన్‌లాండ్ లెటర్ చదువుతూంటే అతని మొహం పంచరంగుల చిత్రమైంది.

"నో... నో నో... వీల్లేదు...!" గొంతు చించుకు వచ్చింది కేక.

ఇదాయనకు మామూలే కాబట్టి కుటుంబ సభ్యుల నుండి రావాల్సిన రెస్పాన్సు రాలేదు.

"లేదు... కాదు... అలా జరగడానికి వీల్లేదు..." పావనమూర్తి గుండెల్లో గుండు సూదులు గుచ్చుకుంటున్నాయి. నరాల్లోంచి వణుకు ముంచుకొస్తోంది.

"ఏమైందండీ..." ఎందుకైనా మంచిదని వంటింట్లోంచి పరుగెత్తుకొచ్చింది సత్యవతమ్మ. భర్త చేతిలో వున్న ఉత్తరం లాక్కుని చదివింది.

"హమ్మో..హమ్మో... అయ్యయ్యో.. ఎంత పనైందీ... నేనేంచెయ్యాల్రో భగవంతుడా!" గుండెలు బాదుకుంది. అప్పుడే దొంగలు దోచేసినట్టు- వణికిపోతుంది.

"అబ్బా... ఏమిటత్తయ్యా మీరు గూడానూ... అసలేముందా ఉత్తరంలో..' జడ అల్లుకుంటూ భూజాత వచ్చేసింది హడావుడిగా.

వరదలొచ్చి కొంపాగోడూ కొట్టుకుపోయిన నిరాశ్రయుల్లా ఇదైపోతున్న అత్తామామల్ని చూస్తే నిజంగా చిరాకేసిందావిడకు.

"ఇంకేం కావాలమ్మా... ఇది చదువూ..." కోడలికి ఉత్తర మందించి నేల మీద చతికిల పడిపోయింది.

గబగబా ఉత్తరం చదివేసి

"ఆఁ... ఇది నిజమా..!" షాక్ తింది భూజాత ఉత్తరాన్నటూ ఇటూ తిరగేసి-

"ఔను... ఇదక్కడి నుండే వచ్చింది అయ్యయ్యో... ఎంత పనై పోయిందండీ..." ఆందోళన అయోమయం నిండుకున్నాయి భూజాత అదుర్దాలో. విరబూసిన మందారంలాగున్న మొహం ఉదయపు కలువలాగైంది. సగం అల్లిన జడ తాచుపాములా వేలాడుతోంది వీపు మీద

ఆఫీసు ఫైల్సు ఇంట్లో చూస్తున్నప్పుడు రఘురాంకు సాధారణంగా బయటి ప్రపంచం కనిపించదు- వినిపించదు. కర్ణాకర్ణిగా ఏదో వినిపించి- తల పక్కకు తిరిగింది. భార్య భూజాత అందించిన ఉత్తరం ఫ్రం అడ్రసు, టూ అడ్రసు చదివి -

"విశేషమేమిటోయ్!" అంటూ భూజాత బుగ్గ మీద చిటికెయ్యబోయి మానుకున్నాడు తల్లిదండ్రుల ఉనికి కనిపెట్టి.

"అబ్బా.... రోమ్ నగరం తగలబడిపోతుంటే ఫిడేల్ వాయిస్తూ కూచున్న నీరో చక్రవర్తిలా... అదేమిటండీ.... ఓ పక్క కొంపలంటుకు పోతుంటే...."

"అబ్బబ్బా... ఏమిటీ వెధవ గోల?అసలు సంగతేమిటో చెప్పకుండా

గొంగ్రుగప్పలా అరుస్తుంటే నేనేం చెయ్యాలి?- అసలే ఆఫీసు ఫైల్సు పెండింగని నేనేడుస్తుంటే...." అందామనుకున్నాడు. కాని భూజాత వాలకానికి భయమేసింది.

సంగతేమిటని ప్రశ్నించాడు కళ్ళతో నే.

"ఆ ఉత్తరం చదవ మన్నానా..." ఆజ్ఞాపించింది ఇంచుమించు.

"ఏమిటో... ఉత్తర విషయాలు..." గొణుక్కుంటూ ఉత్తరం విప్పాడు.

"పితృ సమానులు శ్రీ పావనమూర్తి బాబాయి గార్కి నమస్కరించి వ్రాయునది.

నా రూమ్మేటు- అంటే మీ కూతురు నళిని నిన్న సాయంత్రం బాత్రూంలో పడిపోయింది. వెంటనే డాక్టర్ వద్దకు తీసికెళ్ళాం. ఆవిడకు నెలతప్పి మూన్నెళ్ళిందని తేల్చేశారు డాక్టర్ గారు. పెళ్ళి కాకముందే తల్లి కావడం బావుండదని... అబార్షన్ చేయించుకొమ్మని మా హాస్టల్ మేట్సుమంతా చెప్పాం. నళిని ససేమిరా వినలేదు. ఇప్పుడు దాని ఆరోగ్యం బాగానే ఉంది.

ఇట్లు
మీ కూతురు సమానురాలు
సుగుణ"

రఘురాం నరాల నెవరో ముక్కలు ముక్కలు చేసి కుప్పలు వేసినట్టనిపించింది. కాస్సేపతని మెదడు పంజెయ్యలేదు. కళ్ళ చివర ఎర్ర జీర నాట్యమాడింది. కోపం, ఆవేశం, ఆరాటం అన్నీ ఒకేసారి ఆవహించి కుర్చీలోంచి లేపేసాయి.

విషాదం వీణానాదం చేసింది. ఇల్లంతా మౌనం రాజ్యమేలింది కాస్సేపు. అందరి హృదయాల్లో ఆవేదన... బజార్లో మొహమెత్తుకు తిరగ్గలమా? ఎంత పంజేసింది? కుటుంబ



గౌరవం మట్టిలో కలిపేసింది...

"ఇప్పుడేం చేద్దాం నాన్నా?" రఘురాం చేతులు నెత్తికంటుకు పోతున్నాయి- తండ్రి ముందు కుర్చీలో.


"ఛీఛీ... నా కడుపున చెడబుట్టిందిరా!" మెదడులో కలియదిరిగిన బాధ పావనమూర్తి కళ్ళల్లో కరిగి బిందు రూపం దాల్చింది.

"అద్సరే నాన్నా! ఇప్పుడేం చేద్దాం!అదాలోచించండి.

★ ★ ★ ★

"నాన్నకెలా గుందమ్మా?...

గడపలోనే ఎదురైన తల్లినడిగింది నళిని కంగారుగా. నాన్నకు సీరియస్‌గా వుందని వున్నపళంగా వెంట




బెట్టుకొచ్చాడు రఘురాం.

సత్యవతమ్మ కళ్ళు శ్రావణ మేఘాలైనాయి. గొంతు పెగల్లేదు. నళినికి భయమేసింది.

"చెప్పమ్మా!...

నాన్నకెలాగుందీ?ఎక్కడా నాన్న...." ఆందోళన, దిగులు ప్రతిధ్వనించింది గొంతులో.

"ముందీ ఉత్తరం చదివి ఇందులోని విషయం, నిజమో, అబద్ధమో చెప్పు." వసారాలో కొచ్చిన పావనమూర్తి కళ్ళల్లో నిప్పులు నిగనిగలాడుతున్నాయి.

"సీరియస్ అంటే ఈ సీరియసా?" అనుకుని విభ్రాంతిగా ఉత్తరం విప్పింది. చదివిన ఉత్తరాన్ని పక్కన పడేసి లోపలి కెళ్ళబోయింది.

"మాట్లాడవేం...?" తండ్రి గర్జన గుండెల్ని గుబగుబలాడించింది.

"నిజమే...." అంటూ విసురుగా వెనుదిరిగింది వసారాలోకి.

"ఓసి దౌర్భాగ్యురాలా! పెద్ద చదువులు చదివిస్తే మంచి మొగుడు దొరుకుతాడనుకుంటే...."

పావనమూర్తి చేతులు కూతురు చెంపల మీద ఛెళ్ళు ఛెళ్ళు మన్నాయి. అతని కళ్ళల్లోంచి మిరుగులు దుంకుతున్నాయి. సత్యవతమ్మ వచ్చి ఆపే దాకా ఆగలేదు. కోపం, రోషంతో వొప్పుతున్నాడాయన.

ఇంతవరకు తండ్రి కోపానికెప్పుడూ గురికాని నళిని చెంపలు కందిపోయి మంకెన పూలైనాయి. విషణ్ణ వదనయై కన్నీటిని పమిటతో తుడుచుకుంది. ఎదపొదలోని భావతరంగాల నెటు తరలించాలో తోచక అలాగే నిలబడిపోయింది- దోషిలా.

చంద్రకాంతమణుల్లా మెరిసే వదిన కళ్ళల్లో ఏహ్య భావం.. తనంటే పడి చచ్చే అన్నయ్య చూపుల్లో భయంకరమైన అసహ్యం.

'పెళ్ళి కాకుండా తల్లి కాబోతున్నావంటే... మన పరువూ మర్యాదలే గంగలో విసిరేద్దా మనుకున్నావ్? మా తలలు నరికే సావు గదే...."

గోడ కొరిగి, కొంగు నోటి కడ్డం పెట్టుకుని గోడు గోడు మంటున్న తల్లి వాలకం కలవరం రేకెత్తించింది.

గుండెల్లో పురుడు పోసుకున్న పెనుకేక పెదవుల చాటున భయంకరంగా అణిచి వేయబడింది.

కొన్ని క్షణాలు మౌనం రాజ్యమేలింది.

ఒక్కగానొక్క చెల్లి... రక్తం పంచుకు పుట్టిన చెల్లి మీద ఇంత అసహ్యమా?- రఘురాం అంతరంగం ఎదురు తిరిగింది.

వదినా వదినా అని ఆప్యాయంగా పిలుస్తూ, తన కొడుకు నెత్తుకుని లాలించి, అలరించే మరదలి మీదెందుకింత ఏహ్య భావం? – భూజాత కోపం కరిగి వాత్సల్యంగా మారింది.

పది నెలలు మోసి... కని, చిన్నప్పట్నుంచి అల్లారు ముద్దుగా పెంచిన కూతుర్ని అంతలేసి మాటలనాలా?– సత్యవతమ్మకు తప్పు చేసినట్టనిపిస్తోంది.

గుండల మీద ఆడుకున్న కన్నకూతురు అంతరంగమేమిటో తెలుసుకోలేక రాక్షసంగా దండించడం మానవత్వమేనా?– పావనమూర్తి పంచ ప్రాణాలు చేతిలో కొచ్చాయి.

"ఇంతకీ.... అతనెవరమ్మా..?' అడిగాడు రఘురాం– సాధ్యమైనంత అనునయంగా.

"అన్నయ్యా..." రఘురాం గుండెల మీద వాలింది నళిని.

"చెప్పమ్మా... అతనెవరు? ఏ ఊరు? ఏం చేస్తుంటాడు?" అడిగాడు తిరిగి.

"వాడిదే కులం, ఏ గోత్రం...." నీళ్ళూరిన కళ్ళు తుడుచుకున్నాడు పావనమూర్తి – గాంభీర్యం తగ్గకుండా.

"అతని తలిదండ్రులతో మాట్లాడి పెళ్ళి జరిపిస్తాం.... చెప్పు తల్లీ!" తల్లి హృదయ వేదన.

"అయిందేదో అయింది... చెప్పు నళినీ...." బతిమాలింది భూజాత.

నాలుగు జతల కళ్ళు తన మీదనే దృష్టి కేంద్రీకరించడం అదోలా గన్పించింది- నళినికి.

"అతనూ... అతను...." భయంగా చూచింది తండ్రిని.

"చెప్పు తల్లీ....."

పావనమూర్తి మనసు మెత్తబడుతుందని తెలిసిపోతోంది.

"అతడు మా క్లాసుమేట్... ఆనంద్ కుమార్."

"అంటే... మా తమ్ముడా? భూజాత నోరు పూర్తిగ తెరుచుకుంది.

"అంటే...నా బామ్మర్దా?"

"ఔను..." నళిని బుగ్గల్లో నును సిగ్గులు.

భూజాత ముఖ పద్మం వికసించింది. రఘురాంలో ఆనంద కెరట మెగిసి పడింది. సత్యవతమ్మకు చీకట్లో నెలపొడుపులా గన్పించింది.

"కనీసం ఇల్లూ ముంగిలిలేని సీతాపతి కొడుక్కు నా కూతుర్ని కట్టబెట్టాలా?" పావనమూర్తి కంఠం ఖంగుమంది.

రఘురాం కాశ్చర్య మేసింది. భూజాతకు రోషం పొడుచుకొచ్చింది.

"మా వారికి ఇల్లు లేకపోవడ మేమిటి? వారుంటున్నది సొంత ఇంట్లోనే...?"

అదెప్పుడో తాకట్టు కెళ్ళిందమ్మా!ఇప్పటి కది వడ్డీతో కలిసి తడిసి మోపెడయ్యింటుంది. దాన్ని తెగ అమ్మినా ఋణభారం తీరదు" అందా మనుకున్న పావనమూర్తి నేదో శక్తి నొక్కేసింది.

* * * * *

"ఏమండీ, మనమ్మాయిని ఆనంద్ కుమార్ స్వీకరిస్తా డంటారా? వాళ్ళమ్మా నాన్న లొప్పుకుంటారా?.. నా తల్లి బతుకేమైపోతుందో ఏమో..."

సత్యవతమ్మ బేజారై పోతొంది. ఆవిడ బాధ పక్క సీట్లో కూచున్న భర్తకు తప్ప ఇంకెవ్వరికీ వినబడలేదు- ముందు సీట్లో కూర్చున్న భూజాత, రఘురాంలకు గూడాను.

బస్సు వేగంగా పరుగులు తీస్తోంది ఇవేవీ పట్టించుకోకుండా.

నళినిని ఇంట్లో ఉంచేసి బయల్దేరారు నలుగురు - విషయ మేమిటో తెల్సుకు రావాలని.

అమాయకుడనుకున్న ఆనంద్‌కుమార్ అంతటివాడా?

అందంగా, సీతాకోక చిలకలా గంతు లేసే నళిని మా తమ్ముణ్ణి బుట్టలో వేసుకునేదాకా వచ్చిందా?

అదంతా ప్రేమ మహత్తేనా...? నో...నో ఐతే కావచ్చు.

కాని... పెళ్ళికిముందే శారీరక సంబంధాలకు దారి తీస్తే దాన్నేమనాలి?

తానూ, రఘురాం అలానే చేశారా? కాదే... నిజమైన ప్రేమికు లెవ్వరూ అలా సాహసించరు.

రఘురాం, తనూ ప్రేమించుకున్నామని, పెళ్ళి చెయ్యాలని తల్లిదండ్రుల నడిగారు.. ఒప్పుకోకపోతే... మెప్పించి సాధించారు- కట్నం ప్రసక్తి లేకుండా.




పెళ్ళైంతర్వాతేగదా శారీరకంగా ఒకటైందీ...

ఇంతకీ తమ్ముడేమంటాడో వెధవ!

అమ్మా నాన్న లేమంటారో...

అత్తమీది కోపం దుత్తమీద తీసినట్టు- అత్తా మామలు నన్నెంత సాధిస్తారో...

భూజాత మెదడులో సుడులు తిరుగుతున్నాయి ఆలోచనలు.

బస్సు కుదుపుతో బయటి ప్రపంచంలో కొచ్చింది.

చెప్పాపెట్టకుండా ఊడిపడ్డ వియ్యంకుడూ, వియ్యపురాలూ, కూతురూ, అల్లుడూ ఊడిపడ్డంతో ఆశ్చర్య పడ్డారు - సీతాపతి, రుక్మిణమ్మలు.

"అక్కయ్యా... ఓహ్ బావ గూడా... వ్వాట్ ఎ సర్‌ప్రైజ్..." ఎదురు వెళ్ళి రఘురాం చేతిలోని సూటుకేసందుకున్నాడు ఆనంద్‌కుమార్.

"నువ్వెప్పుడొచ్చావురా తమ్ముడూ...?" అడిగింది- తమ్ముడింటివద్దనే ఉన్నందుకు సంతోషిస్తూ.

"నిన్ననేవచ్చా నక్కయ్యా... కానీ ఇదేమిటీ... కనీసం కార్డు ముక్కనైనా రాయకుండా వచ్చేశారు. పైగా సంక్రాంతి, ఉగాదిలాంటి పండుగ గూడా లేదే..."

"అదేమిట్రా! పండగేదీ లేకపోతే అక్కా బావలు రావద్దా?... వాళ్ళొచ్చినరోజే మనకు పండగ్గదా!" అంటూ కూతురి చంకలో వున్న మనవణ్ణి అందుకుంది రుక్మిణమ్మ.

ఎప్పుడూ విరబూసిన మందారంలా గుండే భూజాత మొహం వాడిన కలువ లాగుంది. వచ్చిన వాళ్ళ మొహాలమీద సంతోషం ఛాయ లసలే లేవు. ఇదేమిటబ్బా అనుకున్నారు సీతాపతి దంపతులు.

విషయమంతా విని కొడుకును నిలదీసారు.

"మేం ప్రేమించుకున్నాం. అందులో తప్పేముందీ?" అన్నాడు ఆనంద్‌కుమార్ - అసలేమీ జరగలేదన్నట్టుగా.

"ఒకరి కొకరు మనసిచ్చి పుచ్చుకోవడం బాగానే ఉంది... కాని అంత అడ్వాన్సవాలా?" గుడ్లురిమింది భూజాత.

"అంత పంజేస్తావట్రా... దౌర్భాగ్యుడా..." కోపంతో ఊగిపోతున్న సీతాపతి ఇంకేమేమో తిట్టాలనుకున్నాడు కాని వద్దని వారించాడు రఘురాం కళ్ళతో సైగ చేసి.

"అయిందేదో అయింది. మా అమ్మాయికీ, నీకూ త్వరగా పెళ్ళవాలి బాబూ!... అంది సత్యవతమ్మ.

"పెళ్ళా..." ఇంకేదో అనబోయిన ఆనంద్‌కుమార్ తండ్రి ఉగ్రరూపం చూచి నోర్మూసుకోక తప్పలేదు.

"పెళ్ళాడకపోతే ఇంకేం చేద్దామనుకున్నావురా? అవ్వా... ఎవరన్నా వింటే

## వంటింటి పజ్యాలు

☆☆☆

### నో ప్రాబ్లమ్

ప్రాణమైనా చెబుతుంది పోయే ముందర
'గ్యాస్' చెప్పదు యింత పిసరైనా అయి పోయే ముందర
కుక్కర్ దింపి యిప్పంగానే
అన్నం నీళ్లుగారిపోయింది జావగా
పప్పు గ్రుడ్లురిమి వురిమి చూసింది!
కిరసనాయిలు డబ్బా విన్నసే డబ డబా!

చారు తగలేద్దామన్నా
అగ్గిపుల్లలు చాలవు కదా
కట్టెపుల్లలు తగలేస్తే
ఇంటి గలాయనతో చావు కదా!

అపురాపురంటూ, వస్తాడాయన
అప్పడాల్ వడియాల్ పప్పులుసుల్
అన్నావు ప్రియా! అంతా గ్యాసేనా?
అని కూలబడ్డ పెద్ద మనిషికి
మిట్టమధ్యాహ్నం నేనెన్ని ముద్దులు
కురిసి తీర్చగలను ఆకలి?

అఫ్‌కోర్స్ వుందో చిట్కా:
హాయిగా వాయిల్ చీర కట్టి టాల్కమ్
పవుడర్ లైట్‌గా అద్ది ఆయనాఫీసు కెదురేగి
పోదాం పదండి హోటల్ కంటూ
ఏ.సి.లో యిద్దరం యింత మెక్కి
ఆయన్నట్లా ఆఫీసులో డ్రాప్ చేసి
నేనిట్లా మ్యాట్నీకి చెక్కేస్తే....ఫినిష్!

మొహమ్మీద ఉమ్మేస్తారు..'' రుక్మిణమ్మ గుండె మండిపోతుంది.

''నేను మగాణ్ణమ్మా... నా కప్పుడే పెళ్ళా?'' రోషం పొడుచుకొచ్చింది.

''సరే లేవయ్యా! మొగాడివే.. మొన గాడివే. పెళ్ళి ఇప్పుడు కాకపోతే కొడుకు నెత్తుకుని చేసుకుంటావా?'' అన్నాడు రఘురాం. మొగాడివైతే అంత పని అర్జెన్టుగా చెయ్యాలా అన్నట్టుగా.

''నాకీ పెళ్ళొద్దు నాన్నా...''

''నోర్మూసుకోరా భడవా..''

పావనమూర్తిలో క్రోధం, అసహనం నిస్సహాయతలు పేరుకుపోయినై.

''ఇంతకీ ఇప్పుడేం చేద్దామంటారు బావగారూ?'' సీతాపతి నడిగాడు సూటిగా పావనమూర్తి

''చేసేదేముంది? పెద్ద ముండా వాళ్ళం తథాస్తు అందాం ముహూర్తాలు పెట్టించేద్దాం...?'' తేల్చేశాడు సీతాపతి.

సత్యవతమ్మ గుండె వేగం నార్మలైంది.

''కాని. . పెళ్ళికి ముందు మాట్లాడుకునే విషయా లేవీ లేవా?'' ఏదో గుర్తు చెయ్యాలనుకున్నాడు ఆనంద్‌కుమార్

''మాట్లాడేదేముందోయ్? నేను మీ అక్కయ్యను పెళ్ళాడినట్టు నువ్వు మా నళినిని పెళ్ళాడాలి ఆ రోజు మీరు మాకేమన్నా ఇస్తే వడ్డీతో సహా వసూలు చేసుకోండి. అన్నీ అవే కండిషన్స్ చదువుకున్నవాళ్ళం ఆమాత్రం అండర్‌స్టాండ్ చేసుకోలేమా? అన్నాడు రఘురాం విషయాన్ని సాగదీయకుండా.

సరేనన్నారంతా అందరి మొహాల్లో ఆనందరేఖ దోబూచులాడింది పావనమూర్తిలో మాత్రం మార్పు లేదు ఏదో పోగొట్టుకున్న వాడిలా డీలా పడిపోతున్నాడు.

పెళ్ళికి ఘనంగా ఏర్పాట్లయినాయి

స్ఫూర్తినిస్తున్న వేద మంత్రాల్ని కమ్మని నాదస్వర ధ్వని పెనవేసుకుంటోంది

కొబ్బరు లాంటి ముక్కు, పెద్ద పెద్ద కళ్ళు, వంపులు తిరిగిన దేహ చాయతో, పెళ్ళికూతురై మత్తగజంలా అడుగు లేస్తూ పందిట్లో కెళ్ళి వయ్యారంగా కూచుంది నళిని చూపుల్తోనే తినేస్తోంది– ఆనంద్ కుమార్‌ను

మంగళసూత్ర ధారణ ముహూర్తం సమీపించింది

''బావగారూ !'' పిలిచాడు సీతాపతి.

''ఏం బావా?'' పరుగెత్తు కొచ్చాడు పావనమూర్తి

''ముహూర్తం సమీపించింది

''చాలా సంతోషం. .''

''సరేగానీ మన కండిషన్

''అంటే !?' పావనమూర్తి భృకుటి ముడిపడింది.

''అబ్బా . అదేనండీ కట్నం తాలూకు డబ్బు'

''ఆఁ . కట్నమా? నేనిస్తా ననలేదే..!'' పావనమూర్తి గుడ్డలు చెమటతో తడిసి పోతున్నై.

## అసలు-వడ్డీ

"ఔ ను. ." అందరికీ వినబడేలా గట్టిగా "మా అమ్మాయి పెళ్ళిలో ఎవ్వరికీ తెలీకుండా... కనీసం రఘురాం-భూజాతలగ్గూడా తెలీకుండా నా దగ్గర యాభైవేలు వసూలు చేశారు గదా! నా పద్ద డబ్బు లేదంటే మీరు విన్నారా? తలకాయ తాకట్టు పెట్టి తెమ్మన లేదూ? ఇవ్వకపోతే పెళ్ళి కాన్సలన్నారు. అవన్నీ గుర్తు కొచ్చుంటాయి. " అనేశాడు సీతాపతి.

"ఛా .. నేనా. . కట్నమా.. ఆఁ.. అదీ.. మీవద్ద... వాళ్ళది ప్రేమ వివాహం గదా! బావగారు జోక్ చేస్తున్నారా?" పావనమూర్తి గొంతు తడారి పోతోంది

"ప్రేమ వివాహమే" స్థాయి హెచ్చింది "కాని అప్పటికప్పుడు ఇల్లు తాకట్టు పెట్టి తెచ్చిచ్చేదాకా మీరు పట్టుబట్ట లేదా?"

"అయ్యో... నేనా.. తీసుకున్నానా. ఏమో!?"

పెళ్ళిపీట మీంచి లేచి-

"ఇచ్చెయ్ నాన్నా! మా కెవ్వరికీ తెలీకుండా మావయ్యను బ్లాక్‌మెయిల్ చేసి తీసుకున్న యాభై వేలకు బదులుగా డెబ్బై వేలిచ్చెయ్!" అంది నళిని ధైర్యంగా. తన ధైర్యానికి తానే ఆశ్చర్య పడింది

"అదెలాగే... నా కడుపు..."

"ఉద్ధరించేందుకే పుట్టాం నాన్నా!" అన్నాడు రఘురాం- మరింకేమీ మాట్లాడ కన్నట్టు

"అంటే . "

"అంటే మా పెళ్ళిలో మా నాన్న ఏమిచ్చినా వడ్డీతో తిరిగివ్వాలని గదా ఒప్పందం. అందుకే..." అంది భూజాత. అంతకు ముందు రోజు పావనమూర్తి అన్న మాటలోని అంతరార్థ మిప్పుడర్థమై. .

"ఛీఛీ... మన పరువు తీశావు నాన్నా! కట్న పిశాచి నిన్ను కూడా మింగేసిందన్న మాట. కట్నం వద్దు మొర్రో అంటే మాకు తెలీకుండా... ఛీఛీ..." అసహ్యంతో ఇవతలకొచ్చేశాడు... అసహ్యంతో ఇధై పోతున్నాడు రఘురాం.

పావనమూర్తి ఇనప్పెట్టిలోంచి నడిచొచ్చిన డెబ్బైవేల రూపాయలు సీతాపతి చేతిలో కొచ్చాయి. తేలుకుట్టిన దొంగలాగైందతని పరిస్థితి.

"ఆ సంగతి తెలిసే మేమీ పంజేశాం బావా!" ఆనంద్‌కుమార్ కళ్ళల్లో విజయగర్వం తొంగి చూచింది. ఆ గర్వం కొంత నళిని కళ్ళల్లో కెళ్ళి కూచుంది.

"మరా. నెల దప్పిన సంగతీ...!?" అనుమాన మొచ్చింది సత్యవతమ్మకు

"అంతా ఉట్టిదే. . కాని మా ప్రేమ మాత్రం గట్టిది. ." అంటూ బ్రాహ్మడి చేతుల్లోంచి మంగళసూత్రా లందు కున్నాడు ఆనంద్‌కుమార్.

నాదస్వరం గొంతు సవరించింది.

మంత్రోచ్చారణ బలం పుంజుకుంది.

పెళ్ళి బాజాలు మోగి పోతున్నాయి.

"కుక్క కాటుకు చెప్పు దెబ్బ" అన్నాడొకాయన.

"మా బాగా బుద్ధి చెప్పారు" అనుకున్నా రెందరో-అక్షింతలు చల్లుతూ. .

